# నేం తప్పింది

పాట్టిపబత్యాల వనజ

"హమ్మో రామా! ఏవిటండీ ఈ విడ్డూరం. ఆఫీసుకి నాలుగు రోజుల్నుంచి వెళ్ళకుండా సిక్ లీవ్‌లు పెడ్తూ ఇంట్లో కూర్చుని — అలా జుట్టంతా పీకేసుకుంటూ — ఆ బల్లకేసి బుర్ర బద్దలు కొట్టుకుంటూ — అయిదు నిమిషాలకో సిగరెట్టుని తగలేస్తూ — అరగంటకో కాఫీ కప్పుని ఖాళీ చేస్తూ..."

"అబ్బబ్బా! ఆపవే నీ దండకం — మూడ్ రాక నే ఛస్తూంటే మధ్యలో నీదొక కాకగోల."

"ఏం మూడండీ: ఇన్నాళ్ళబట్టి కథలు రాస్తున్నారా! ఒక్కటి... ఏ ఒక్కటైనా ప్రచురింపబడిందా! మీరు రాయడం — అవి తిరిగి రావడం... విసుగు చెందని విక్రమార్కుడిలా మీరు రాయడం... మళ్ళీ అవి తిరిగి రావటం మామూలైపోయింది కదండీ. ఆఖరికి కథల్ని మోసుకొచ్చే పోస్ట్‌మెన్‌కి కూడా మీరంటే అలుసైపోయింది" అంది తేజ.

"పోనీలేవే: ఇప్పుడు పేరున్న పెద్ద రైటర్ల కథలన్నీ ఇలాగే మొదట్లో తిరిగొచ్చేటివేనని ఆ పోస్ట్‌మెన్‌కి తెలీదేమో అన్నాడు మురళి.

"మీరు త్వరగా రైటర్ అవ్వాలంటే నామాట వినండి. ముందుగా మీ కథల్ని చిన్న చిన్న పత్రికలకు పంపి అందులో పేరూ, అనుభవం సంపాదించుకున్న తర్వాత — అప్పుడు రాయండి భూమికి కథ."

"న్నో! నేఛస్తే అలాంటి పని చేయను 'లార్‌జస్ట్ సర్క్యులేటెడ్' అయినటువంటి ఆంధ్రభూమికే రాయాలి — నా మొట్టమొదటి కథ అందు 'నే పడాలి — అది అందరూ చదవాలి — నే పెద్ద రచయితనైపోవాలి — నా జన్మ చరితార్థం కావాలి..."

"హా! ఈ జన్మలో మీరు రచయితైనట్లే."

"ఇదిగో ఇలాంటి ఈసడింపు మాటలతో నన్ను డిజప్పాయింట్ చేసి నా మనసును చెడగొట్టావంటే — నేనింకా పెలవులు పెట్టూ కూర్చోవాల్సొస్తుంది — మూడ్‌కోసం."

"మూడా... మూడూ... మూడూ... సరే. మీరీ వసారాను పట్టుకుని వ్రేలాడుతూ — ఇంట్లో కూర్చుని వుంటే — ఫస్ట్‌కి మన చేతికి వచ్చేది జీతం కాదు..."

"నిజవే ఇప్పుడు నేనో మాంఛి కథ రాశాననుకో. నాకూ — నా అర్థాంగివైన నీకూ... పదిమందిలో ఎంత పేరొస్తుందో తెలుసా. ఏదో ఒహటి గీకి పారేసేందుకు అదేమైనా చిల్లాటప్పా పత్రికనుకున్నావా. ఆంధ్రభూమికి కథ రాయాలంటే — అదెలా వుండాలో తెలుసా.

వాస్తవికతకు దగ్గరగా — అసహజానికి దూరంగా — పాఠకుల హృదయాలకి హత్తుకు పోయేట్లుగా — సామాజిక స్పృహ ఉట్టి పడేటట్లుగా — ఎడిటర్‌గారి గుండెల్ని పిండేసేట్లుగా..."

**శృతికి కళ్ళనీళ్ళు కాలవలు కట్టి బుగ్గలపై నుండి జారి పోతున్నాయి. దుఃఖాన్ని అణచుకోలేనట్లు ఆమె అధరాలు అదురుతున్నాయి. బాధను దిగమింగుకోలేక—కంఠనాళాలు కదిలిపోతున్నాయి. భర్తపై అసహ్యం ఆక్రమించుకుంది.**

"అమ్మో. కథ రాయడమంటే — తెల్లకాగితంపై నీలి సిరాతో చెరపడమనుకున్నానే గానీ — ఇందులో ఇంత తతంగముందని నాకు తెలీనేలేదండీ — నే వేడిగా కాఫీ తీసుకొస్తాను — మీరు బాగా ఆలోచించి కథ మొదలెట్టండి..."

"కాఫీ ఇప్పుడేగా తాగింది — ఈసారి 'ఛాయ్' కలుపుకురా.

"అలాగే క్షణంలో తెస్తాను" అంటూ కిచెన్‌లోకి వెళ్ళింది.

"పోస్ట్!" అన్న కేకతో — టీ కలుపుతున్న తేజ — ఆ పనిని అక్కడే వదిలేసి — పరుగున వీధి గుమ్మం దగ్గరకెళ్ళింది.

"ఓ పొడవాటి ఎయిర్‌మెయిల్ కవర్ని చూసి — రాసింది ఎవరైవుంటారా! అని ఆశ్చర్యపోతూ — జాగ్రత్తగా అందుకుని — అటూ ఇటూ త్రిప్పిచూసి — మురళి పేరు మీద వచ్చిన ఆ లెటర్ని — అక్కడికక్కడే ఓపెన్ చేసింది.

వక్కటి దస్తూరి — ఇదివరకెన్నడూ ఇలాంటి లెటర్ని చూసి వుండనందున '— ఆత్రుత అణచుకోలేక ఆ వుత్తరాన్ని చదవసాగింది.

"మైడియర్ మురళీ!"

కనులు తెరిచినా నీవామె — నే కనులు మూసి నీవామె అన్నట్లుంది నా పరిస్థితి. మనం కలుసుక అప్పుడే రెండేళ్లు దాటిపోయాయి కదూ! ఈ మధ్య కాలంలో — నాకు ఒక్క లెటరైనా రాశావా.

అవునులే. నువ్వు పెళ్ళి చేసుకుని నన్నింత త్వరగా మరచిపోతావని నేను కలలో కూడా వూహించలేదు మురళీ.

ఆ రోజులు మరచిపోయావా! అదే మన కాలేజీ రోజులు. ఒకే కంచంలో తింటూ — ఒకే మంచంపై పదుకుంటూ — ఎంత 'లవ్‌లీ'గా గడిపే వాళ్ళం నువ్వొక్క క్షణమైనా నన్నొదిలి వుండే వాడివా.

మురళీ ఇవన్నీ నీకెందుకు రాస్తున్నానో తెలుసా. ఇంతగా విడదీయరాని ఈ బంధాన్ని — పెళ్ళనే పేరుతో దూరం చేస్తున్నావేమోనని భయం.

నేనేమో అహర్నిశలూ — నీ ధ్యాసనే వూపిరిగా — నీ రూపమే ఆయువుగా పోసుకుని బ్రతుకుతున్నాను.

ఇంతెందుకూ మొన్న... అంటే రెండేళ్ళ క్రింతం — నేను బెల్జియం నుంచి వచ్చినప్పుడు ఆ నెలరోజులూ ఇద్దరం ఒకటై ఎలా గడిపామో గుర్తుందా. ఆఖరికి నిద్రలో కూడా నన్నొదలకుండా గట్టిగా వాటేసుకుని పదుకునే వాడివి.

నే వెళ్ళిపోయేరోజు — పసి పిల్లాడిలా నన్నల్లుకుపోయి — నువ్వు వలవలమని ఎలా ఏడ్చావో — తలచుకుంటూంటే నా గుండె చెరువై పోతూన్నదంటే నమ్ము.

మురళీ నిన్ను చూడాలనీ — నీతో గడపాలనీ — అక్కడినుండి రెక్కలు కట్టుకుని బొంబేలో దిగాను. రేపు మధ్యాహ్నం మూడు గంటలకంతా నీముందుకి వచ్చి వాల్తున్నాను. ట్రైన్ దగ్గరికి వస్తావు కదూ.

నీ భార్య పుట్టింటికి వెళ్ళివుంటే — మనకు హాయి. మీ ఇంట్లోనే ఇద్దరం ఒకటై జాలీగా ఎంజాయ్ చేయవచ్చు. ఆమె అక్కడే — నీ దగ్గరే గనక వున్నట్లైతే — నేను తప్పనిసరిగా లాడ్జిలో దిగాల్సి వస్తుంది. ఎందుకంటే... ఈ నెలరోజులూ నే ఇంట్లో వుండి — పాపం. మీ ఆవిడకు ఇబ్బంది కల్గించడం ఇష్టంలేక.


ఉంటాను మురళీ

నీకోసం పరితపిస్తున్న నీ రాధ.

శృతికి కళ్ళనీళ్ళు కాలవలుకట్టి బుగ్గలపై నుండి జారిపోతున్నాయి. దుఃఖాన్ని అణచుకోలేనట్లు ఆమె అధరాలు అదురుతున్నాయి. బాధను దిగమింగుకోలేక — కంఠనాళాలు తెగిపోతాయేమో — అన్నట్లుగా కదిలిపోతున్నాయి. భర్తపై ఎనలేని అసహ్యం శరీరమంతా — అణువణువునా ఆక్రమించుకుంది.

నామీద ఇంత ప్రేమ ఒలకబోస్తున్న వీరు — పెళ్ళికాక మునుపునించే — ఈ వగలాడితో సంసారం సాగించారన్నమాట. దొంగముండ — రాధట... రాధ. నేను పుట్టింటికి వెళితే ఇంట్లోనే తిష్టవేద్దామనుకుందేమో.

అందుకే కాబోలు — వారు వారంరోజుల బట్టీ — 'ఓ నెల రోజులు మీ అమ్మగారింటి కెళ్ళి రెస్ట్ తీసుకోకపోయావా! అందులో నువ్వు వుట్టి మనిషివి



...డా కాదామె!'' అని అంటూంటే — 'ఆహా! వ...రికి నేనంటే ఎంత ప్రేమ!' అనుకుంటు ...ప్పితబ్బిబ్బైపోయానే — ఇదా వీరు అడుతు...టకం.

అందుకే అంటారు — 'పెళ్ళాల్ని అతిగా ప్రేమిం... మొగుళ్ళకు తప్పకుండా — ఉంపుడు కత్తె... ...ంటారని. అది తెలియకే ఇన్నాళ్ళూ — వీరి కప... ప్రేమకు మురిసిపోయి — మోసపోయాను.

ఇప్పుడెలా: ఈ లెటర్ని వారికి చూపించడమా ...క్కడికక్కడే చింపి పారేయడమా. చిం...స్తే ...పాటికంతా అది ఇంటికి రాదా! అప్పుడైనా ...టర్ సంగతి వారికి తెలిసిపోదా?

''శృతీ! స్ట్రాంగ్ ఛాయ్ అర్జంట్'' మురళి పి... ...తో ఉలిక్కిపడి చూసింది. చేస్తున్న వెధవ పను... ...క — ఛాయట ఛాయ్ హద్దులు దాటిన ఆవేశం...

మురళి గదిలోకి దూసుకువెళ్ళి — ఆ లెట...ర్ని ...బిల్‌పై విసిరికొట్టి.

''చెప్పండి! ఈ రంకుముండ విషయం నాకెంద... ...దాచారో చెప్పండి. ఇన్నాళ్ళూ — దీనితో శృంగార... ...లించిన మీరు దీన్నే కట్టుకోక నన్నెం... ...కు ...సుకున్నట్లు...''

మురళి శృతి మాటలు వినిపించుకునే స్థితిలో ... ...ు.

ఆ లెటర్ని చూడ...నే — ఆనందం పట్టలేక — అమాంతం దాన్ని గు...ండెలకు హత్తుకుని — ముద్దులతో ముంచెత్తసాగాడు.

''చాల్లే ఇక ఆప...డి! ఎదురుగా భార్య వుందనైనా లేకుండా అది రా...సి లెటర్‌కి అంతగా ముద్దులు పెట్టేస్తున్నారే! రేపు ...న్ని చూశారంటే — ఇక నేను గుర్తుంటానా'' ...పుని అపుకోలేక చీరకొంగుని నోటిలో కుక్కుకుం...

''ఆవేశపడి — ...న్నపార్థం చేసుకోకు శృతీ! నే చెప్పేది సాంతం వి...''

''ఇంకా ఏం విన.... ఇది లెటర్‌కాదా. దీన్ని రాసింది రాధ కాదా చెప్పండి ...టెల్ మీ ట్రూత్!!''

శృతి ఎన్ని మాటలంటున్నా ఉలక్కుండా — పలక్కుండా — వంచిన తల ఎత్తకుండా కూచున్న చోటునుండి కదలకుండా తదేకంగా ఆ లెటర్‌వంకే చూస్తూ ఆలోచిస్తూండి పోయాడు.

''నిజం చెప్పడానికెందుకింత తటపటాయిస్తున్నారు? అబద్ధంతో నన్ను కప్పి పుచ్చడానికి మూడ్‌కోసం ట్రై చేస్తున్నారా! చూడండీ పవిత్రమైన ఈ సంసారంలో — మీ కల్పితమైన కథలతో కలుషితం చేయకండి. చెప్పండి — ఈ రాధ రాసిందంతా నిజమే కదూ!''

''నిజమే!'' తలెత్తకుండానే బదులిచ్చాడు.

''చదువుకునే రోజుల్నుండీ మీరిద్దరూ గాఢంగా ప్రేమించు....''

''నిజమే''

''రెండేళ్ళ కొకసారి అది మీ దగ్గరికి రావడం — నెలరోజులు మీతో గడపడంకూడా...''

''నిజమే!''

''మరి దాన్నే పెళ్ళెందుకు చేసుకోలేదు!''

''చెప్తాను శృతీ! నీకన్నీ వివరంగా చెప్తాను. మా విషయం నీకింత త్వరగా తెలిసిపోతూందని — నేను కలనైనా వూహించలేదు. ఇక చెప్పక తప్పదు గనక చెబుతున్నాను విను.

పల్లెటూరులో మా అమ్మానాన్న వ్యవసాయం చేసుకుంటూ — నన్ను కష్టపడి చదివించుతుండే వారు. విజయవాడలో నేను 'బి.కామ్' ఫైనలియర్ చదువుతున్నప్పుడు — మా వూర్లో పదవుల కోసం — ఇరువర్గాల పార్టీలమధ్య — ఏవో తగవులొచ్చి — అర్ధరాత్రి వూరంతా నిద్రబోతున్న సమయంలో — కొందరు దుండగులు — ఇళ్ళన్నీ తగులబెట్టేశారు.

ఆ దహన కాండలో నాతల్లిదండ్రులతో పాటు — ఆస్థిపాస్తులు కూడా బూడిదైపోయాయి. అయినవాళ్ళు ఆదరించకపోగా — పైగా నన్ను అష్టదరిద్రుడివని అపహాస్యం చేస్తుంటే — ఆ కోపంతో — ఏ నెలాగైనా కష్టపడి చదివి — ప్రయోజకుడి నవ్వాలనే పట్టుదలతో విజయవాడకొచ్చి — ఒకవైపు కాలేజి కెళుతూ — మరోవైపు పార్ట్ టైం జాబ్ కోసం వెదకసాగాను.

కానీ. ఎక్కడ చూసినా నోవేకెన్సీలే. రోజులు గడుస్తున్న కొద్దీ — నా పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. ఫీజు కట్టలేక కాలేజికెళ్ళకపోవడం — అద్దె ఇవ్వలేక పెట్టేబేడాతో వీధిన పడటం అన్నీ వెంట వెంటనే జరిగిపోయాయి.

నేనంటే ఇష్టపడే నాక్లాస్ మేట్ రాధ — నేను కాలేజ్ కెందుకు రావడం లేదో తెలుసుకుని — నన్వెతుక్కుంటూ — కారులో బెగ్గర్స్ పార్క్ దగ్గరికి వచ్చి — నన్నాస్థితిలో చూసి — విలవిల్లాడిపోతూ—

"మురళీ! నాతో వచ్చేయ్. నీకన్ని విధాలా సహాయంగా వుంటాను — నువ్వంటే నాకెంతో ఇష్టం. నిన్నే పెళ్ళాడాలనీ వుంది. కానీ. చిన్నప్పుడే ఫారిన్ లో సెటిల్ అయిపోయిన మా మామయ్య కొడుకుతో — నా పెళ్ళిని నిశ్చయించారు మా వాళ్ళు.

డిగ్రీ పూర్తవగానే — నేనెలాగూ ఎం.బి.ఏ' చేయడానికి విదేశాలకెళుతున్నాను కాబట్టి అక్కడే మా బావను పెళ్ళి చేసుకుని స్థిరపడిపోతాను.

అయితే. మొదటి చూపులోనే నా మనసును నీకే అంకితం చేసినందునా — నువ్వీ దుస్థితిలో వుంటే చూడలేకపోతున్నందునా — ఎవరేమైనా అనుకున్నా సరే. ఇండియాలో వుంటున్న ఈ కొద్దికాలం నీతోనే వుండదలిచాను. నన్ను కాదనకు — కాదనకు మురళీ ప్లీజ్! అంది.

ఆ సమయంలో — వస్తువులతో మాసి — కొన వూపిరితో కొట్టుకులాడుతున్న నాకు అందమైన రాధ అమృత భాండంలా అగుపించింది. సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ కారెక్కాను.

ఆ కారు వూరికి దూరంగానున్న ఓ పెద్ద భవంతి ముందు ఆగింది.

రాధతో నా ఇంట్లోకడుగుపెడితే — గెట్ అవుట్ అంటూ వాళ్ళ నాన్నగారు మెడపట్టి — నన్ను బైటికి గెంటేస్తే! అ మాటే రాధతో అనేశాను.

"భయపడకు మురళీ! ఇక్కడ నేనూ — వండి పెట్టడానికి ఓ వాయరూ — ఇంటిని చూసుకోడానికి ఓ ముసలమ్మ తప్ప — ఇంకెవరూ వుండరు. నాన్నగారు ఎస్టేట్ వ్యవహారాలు చూసుకుంటూ ఊటిలోనే వుండిపోయారు" అంది.

"హమ్మయ్య!" అంటూ తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాను.

అప్పట్నుంచీ మా ఇద్దరిదీ ఒకటే మంచం — రాధ నా ప్రాణానికి ప్రాణంగా — ఊపిరిలో ఊపిరిగా — జాలిగా ఏ అంగమొక క్షణంలా సరసశృంగారాల్లో తేలిపోసాగాము.

నా చదువు పూర్తవగానే — ఆమె తన తండ్రిగారి పలుకుబడినుపయోగించి నాకు పెద్ద ఉద్యోగం ఇప్పించి — ఆ తర్వాత ఆమె శాశ్వతంగా ఇండియా వదిలి వెళ్ళిపోయింది. అప్పట్నుండీ ఆమె నన్ను మరువలేక — పెళ్ళయినాసరే — రెండేళ్ళకొకసారి రావడం — మేమిద్దరం ఎంజాయ్ చేయడం పరిపాటైపోయింది.

శృతీ. ఇదీ జరిగిన కథ. నువ్వు మమ్మల్ని అర్థం చేసుకుని — రాధ రాకను మనఃస్ఫూర్తిగా అంగీకరించాలని ఆశిస్తున్నాను.

"అది జరగని పని — ఈ శృతి బ్రతికున్నంత కాలం ఆ రాధను నా ఇంటిగడప తొక్కనివ్వను..."

"చూడు. నేను జీవితాంతం నీతో సంసారం చేయవలసిన వాడినే కదా! రెండేళ్ళకొక్కసారి — కేవలం ఒక్క నెల రోజులు మాత్రమే! కాస్త కళ్ళు మూసుకోలేవా! ఆ తర్వాత ఆమె తన దారిని తానెళ్ళిపోతుంది. మనం యధాప్రకారం...."

"ఛీ! అలా మాట్లాడ్డానికి మీకు సిగ్గేయడం లేదూ! నెలరోజులు మీరు దానితో సుఖపడుతుంటే — నేను చూసీ చూడనట్లు వూరుకోవాలా! ఏం మగాళ్ళండీ మీరు. తన భర్త హృదయంలో తనకంటే ముందు మరో ఆడది స్థానమేర్పరచుకున్నదని తెలిస్తే — నేనే కాదు — ఏ భార్యా సహించలేదండీ."

"నన్నేం చేయమంటావు శృతీ! మా బంధం అలాంటిది — ఆ రాధ దయవల్లే కదా నేనింతటివాడి నయ్యానూ — నీకు మొగుణ్ణి కాగలిగాను..."

"ఇదిగో! మళ్ళీ దాని మాటెత్తారంటే నేనూరుకోను! ఇంతకాలం మీరిద్దరూ ఎలా తిరిగారో — ఎలా చచ్చారో నాకనవసరం . ఏంచేతంటే! మీలాంటి చంచల మనస్కుణ్ణి కట్టుకున్న నేరానికీ — ఇంకొద్ది నెలల్లో — ఈ భూమ్మీదకి మన దాంపత్య ఫలాన్ని తీసుకొస్తున్న పాపానికి — నేనివన్నీ మరచిపోక తప్పదు కాబట్టి — ఇకమీదట మీరాముండతో కలవననీ — నా కడుపులోని బిడ్డపై ప్రమాణం చేసి మరీ చెప్పండి. అదిక్కడకు రానవసరం లేదని — వెంటనే టెలిగ్రాం ఇచ్చేయండి..."

"నేనంత విశ్వాస ఘాతకుడ్ని కాదు శృతీ!"

"అయితే! అదిక్కడకు రావడం తప్పదా!"

"తప్పదు!"


అతడి సమాధానానికి ఆమె ఖిన్నురాలైపోయింది. వారి గుండెల్లో అంత పటిష్టంగా తిష్టవేసిన ఆ రాధను — నల్లిని రాచినట్లు కాలరాచి పారేయ్యాలన్పించింది.

'రేపే పాటికంతా అదిక్కడకు వచ్చేస్తుంది. ఇద్దరూ చెట్టాపట్టా లేసుకుని — బెడ్ రూంలోకి దూరి. ఒకరి కౌగిలిలోఒకరు ఒదిగిపోతూ — తమకంతో పెనవేసుకుని మంచంపై మెలికలు తిరిగిపోతూ — నవ్వుతూ — కేరుతూ సుఖిస్తుంటే—

నేనేమో బాధతో — భారమైన ఈ కడుపుతో — బానిసలా వాళ్ళకు చాకిరీ చేసిపెడ్తూంటే—

కూరల్లో ఉప్పు తక్కువైందనో — కారం ఎక్కువైందనో — అది నన్ను తిడుతుంటే — శ్రీవారు దానికి వంత పాడుతుంటే — ఆ తిట్లన్నీ భరిస్తూ — బరువుగా రోజులు నెట్టుకొస్తూ — నెల గడపాలన్న మాట. ఆమె ఎంత నిగ్రహించుకోవాలనుకున్నా దుఃఖం గుండెల్లోంచి తన్నుకు వచ్చేస్తూంది.

ఆ రాత్రి మురళి హోటల్ కెళ్ళి భోజనం చేసి —



## వాయిదా

గట్టిగా చెంపలేసుకుంటూ చెప్పింది రమ్య.

"బుద్ధిలేక లాయర్ని కట్టుకున్నా".


"లా పాయింట్లు లాగుతున్నాడా?"

"కాదు.

ప్రతి దానికీ వాయిదా లేస్తుంటాడు..." శోభనం అయిన ఏడాది దాటాక చెప్పింది బాధతో.

—ఆర్.లక్ష్మిప్రియ

(సికింద్రాబాద్)





గొప్ప

గొప్పలు పోతూ చెప్పాడు సుందరం

"నా వ్యాపారంలో ప్రతోడు తలదూరుస్తాడు తెల్సా?"

"ఓహో అంత పెద్ద వ్యాపారమా నీది?"

"అవును.

టోపీల వ్యాపారం —" చెప్పాడు తలెగరేస్తూ.

+యు.యు.ఊరుకుంద
(ఎమ్మిగనూరు)

శృతికూడా క్యారియర్ తీసుకొచ్చి — తినమని బతిమలాడాడు.

పిలిచినా పలక్కుండా ముడుచుకుని పడుకుండి పోయింది.

ఆమె ఆలోచనలు ఓ కొలిక్కి రాకముందే భళ్ళున తెల్లవారిపోయింది.

మురళి హుషారుగా ఈల వేసుకుంటూ — ఇల్లంతా నీట్‌గా సర్దేశాడు.

"శృతి! ఇంకొద్ది రోజులు రెస్ట్ అవసరమన్నట్లుగా — డాక్టర్ సర్టిఫికెట్ తీసుకుని — ఆఫీసులో ఇచ్చి — వచ్చేటప్పుడు ఆటో తీసుకొస్తాను. నువ్వు తయారగా వుండు — స్టేషన్‌కెళ్ళి రాధని రిసీవ్ చేసుకుని వద్దాం" అంటూ ఆమె సమాధానానికై ఎదురు చూడకుండా హడావిడిగా వెళ్ళిపోయాడు.

"అబ్బో! ఏం సంబడం. వారికి అది గొప్ప కావచ్చేమో! కానీ నాకేంటి. నేను కూడా వెళ్ళి దాన్ని రిసీవ్ చేసుకోవాలట రిసీవ్. పళ్ళు పటపటమని కొరికింది శృతి.

ఇంట్లో పెళ్ళాం ముందరే. ఆ రంకు ముండతో .... ఛీ ఛీ! తలచుకుంటూంటేనే అసహ్యమేస్తుంది. ఇలాంటి వికృతపు బ్రతుకు బ్రతికేకంటే చావడమే మేలు — అవును — చావడమే మేలు. బ్రతికి బావుకునేదేముంది — చచ్చి సాధించేదేముంది!

భార్య చచ్చినా పీడాపోయింది — కోరుకున్న ఆడదానితో హాయిగా ఎంజాయ్ చేయొచ్చు అనుకుంటారేగానీ! పెళ్ళాం పోయిందని ఎందుకు బాధపడతారు ఈ మగాళ్ళు.

అలాకాదు — చచ్చి సాధించాలి. వీళ్ళకు బాగా బుద్ధి వచ్చేట్లు చేయాలి. మళ్ళీ జన్మలో పరాయి ఆడదాని కన్నెత్తైనా చూడనీకుండా — తగిన గుణపాఠం చెప్పాలి. ఆడదంటే అబలకాదు — అవసరమైతే ఆదిశక్తి! అని నిరూపిస్తాను' శృతిలో ఆవేశంతోపాటు ఓ విధమైన తెగింపు కూడా చోటు చేసుకుంది — వీళ్ళిద్దరెంతా ఎలా సుఖపడతారో చూస్తాను. వెంటనే పెన్నూ — పేపర్ అందుకుని ఇలా రాయసాగింది.

గా. ఎస్.పి గారికి

శృతి అనే ఓ అభాగ్యురాలు — చేతులు జోడించి విన్నవించుకుంటున్న మనవి. నా భర్త అసభ్యకరమైన ప్రవర్తన మూలంగా — నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను — ఇందుకు బాధ్యులు నాభర్తా — అతడి ప్రియురాలు రాధ కూడా. పైగా నేను గర్భవతిని.

నా చావుకు కారణమైన వారిని — కఠినంగా శిక్షించగలరనీ — ఇకపై నాలాంటి అమాయకులైన ఆడవారిని ఆత్మహత్యలనుండి ఆదుకోగలరనీ ఆశిస్తూ—

శాశ్వత సెలవు తీసుకుంటున్న
శృతి

ఇదే విధంగా హోమ్‌మినిస్టర్‌కీ — ఛీఫ్ మినిష్టర్‌కీ — ఆ వీధిలోవున్న పోలీస్ స్టేషన్‌కీ లెటర్స్ రాసేసి — అవన్నీ పోస్ట్ చేసి — వచ్చేటప్పుడు పురుగులమందు కొనుక్కుని వచ్చింది. నా చావు మగవాళ్ళకి సింహస్వప్నం కావాలి. మహిళా లోకానికి మేలుకొలుపు పాడాలి. పెళ్ళయి ఏడాది నిండకముందే నా జీవితం అంతం అయిపోతుంది. విరక్తిగా అనుకుంది.

తలుపులు గడియవేసి ఆ బాటిల్‌ని జాగ్రత్తగా సీల్ తీసి — ఉన్నఫళంగా ఆ పాయిజన్ అంతా నోటిలో పోసుకోబోయిన శృతికి — ఆమె తల్లి గుర్తొచ్చింది. ఇంత మందికి లెటర్స్ రాసాను. పుట్టింటికి రాయడం మరిచాను—

ఎంత ఖర్చయినా సరే. ఆఖరికి సుప్రీంకోర్టు వరకైనా వెళ్ళి తన చావుకు కారణమైన భర్తకీ — ఆ వగలాడికీ కఠిన శిక్ష విధించేట్లుగా చేయమని రాయాలి. అనుకుంటూ లెటర్‌పాడ్ అందుకుని ఇలా రాయసాగింది.

అమ్మా! నేను చచ్చిపోతున్నా... పెన్‌లో ఇంక్ అయిపోయింది. ఇంక్ బాటిల్‌కోసం ఇల్లంతా వెదికింది. కనబడలేదు. ఒకవైపు మురళి వచ్చేస్తాడమేమోనని కంగారు. ఇక లాభం లేదనుకుని భర్త రాసుకునే బాల్ పాయింటెడ్ పెన్‌కోసం — అతడి అల్మైరా తెరిచి చూసింది. డైరీ రాస్తూ రాస్తూ మధ్యలో అలాగే వదిలేసున్నాడు — ఆ డైరీ తెరచి ఆ పెన్ తీసుకోబోతూ — అప్రయత్నంగా అతడు రాసిన అక్షరాల వంకచూసి — ఒక్కసారిగా షాక్ తిన్నట్లయ్యింది శృతికి.

"ఒరేయ్ రాధాకృష్ణా! నేను రచయితనై పోవాలని — ఆఫీసుకి సెలవులు పెడ్తూ ఇంట్లో కూర్చుని — బుర్రలు బద్దలు కొట్టుకున్నా — నాకెలాంటి 'థీమ్' తట్టలేదు — ఇంతలో నీ లెటర్‌ని చదివిన నా భార్య శృతి — నువ్వు ఆడపిల్లవనుకుని — నన్ను నిలదీసింది. లేదు మొర్రో! అని మొత్తుకుందామనుకున్నా — ఆమె వినే స్థితిలో లేదు.

అప్పుడే నా మనసులో చప్పున ఓ మెరుపు మెరిసింది. ఔనని చెప్తే — ఈ ఆడాళ్ళ భావాలెలా వుంటాయో — ఇదే ఓ కథగా రాస్తే — అనుకున్నదే తడవుగా — ఓ చిన్న అబద్ధంతో శృతి ఆవేదననూ — ఆక్రోశాన్ని యధాతధంగా రాసేశాను.

ఈ కథ ఎండింగ్ ఏమిటో తెలుసా! నిన్ను రిసీవ్ చేసుకోడానికి రానంటున్న శృతిని బలవంతంగా లాక్కురావడం — అంతవరకూ ఏడుస్తూవున్న శృతి — నువ్వు ట్రైన్‌లోంచి దిగి నన్ను వాటేసుకోగానే — నిన్ను చూచి — అర్థంగాని సస్పెన్స్‌తో 'ఆ!' అని నోరు తెరచి చూస్తుండటంతో — కథ పూర్తయిపోతూంది.

ఇదంతా నీ చలవేరా! ఆనాడు నన్ను ఆదరించి — ఇంతటివాడ్ని చేశావ్. ఈ నాడు — నేనో మంచి కథను రాయడానికి — ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా సాయపడ్డావ్. నేను కథ రాయాలనే తపనతో — నువ్వు ఆడపిల్లవని — శృతిని నమ్మించి — ఆమెని తీవ్ర మనఃక్షోభకు గురి చేస్తున్నందుకు — నాకూ చాలా బాధగా వుందిరా.

అయినా ఇంకెంత! ఇంకొద్ది గంటల్లో నువ్వెవరో తెలిసిపోతుందిగా — అన్న ధైర్యంతో — ఆ మాత్రం నిగ్రహంగా వుండటానికి ప్రయత్నిస్తున్నా...

బజ్జర్ అదే పనిగా మ్రోగడంతో — ఆ డైరీని యధాస్థానంలో వుంచి — పరుగున వెళ్ళి తలుపు తెరచి — మురళివైపు చూసి సిగ్గుపడుతూ ముసి ముసిగా నవ్వుతూన్న శృతిని చూస్తూ — ఆశ్చర్యపోతూ.

ఈ ఒక్క నెలరోజులూ 'ఎడ్జెస్ట్' అయిపోడానికే నిర్ణయించుకున్నావన్నమాట" అన్నాడు మురళి — తను చూస్తున్నది కలో! నిజమో — అర్థంగాక.

"నెల తప్పిందీ — మీకథ ఎండింగ్ తప్పయిందిగానీ. ముందు పదండి — మీ ఫ్రెండ్ రాధాకృష్ణగార్ని రిసీవ్ చేసుకుందాం!" అతగాడి వైపు కన్నుగీటి — కొంటెగా నవ్వుతూ అంది.

"ఆ!" ఇప్పుడు నోరు తెరవడం మురళి వంతయ్యింది.

*

